# చాటింపు గొప్పగ.. సభ చప్పగ..

- ములుగు సభలో పసలేకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ప్రసంగం
- హిందీలో ఒకటి.. తెలుగులో మరోటి చెప్పడంతో అర్థం కాక సభికుల అయోమయం
- రాహుల్ గాంధీ మాట్లాతుండగానే వెళ్లిపోయిన జనం
- మాజీ ప్రధాని పీవీ పేరును ప్రస్తావించని ప్రియాంక
- ఆమె మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన భూపాలపల్లి అభ్యర్థి

ములుగు, అక్టోబర్18 (నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామాంజాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బుధవారం సాయంత్రం నిర్వహించిన సభ పరిస్థితి 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అన్న చందంగా మారింది. చాటింపు గొప్పగా ఉన్నా.. సభ చప్పగా సాగడంతో ప్రజల నుంచి స్పందన కరువైంది. తెలంగాణ ప్రాంతంపై ఆవగింజంతైనా అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ప్రసంగాల్లో ప్రసలేకపోవడం, వారు హిందీలో ఒకటి చెబితే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలుగులోకి అనువదిస్తూ మరోటి చెప్పడంతో సభకు వచ్చినవారు బిత్తరచూపులు చూశారు. పసలేని ప్రసంగాన్ని వింటూ మహిళలు 'దేవుడా రాములా' అంటూ అర్థం కానిముచ్చట్లను కాసేపు విన్నారు. ఎంత విన్నా సొంపుగా లేదని అనుకున్నారో ఏమో రాహుల్ ప్రసంగిస్తుండగానే మహిళలు బయటకు వెళ్లిపోయారు. ప్రజలు వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆపేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆగండంటే ఎక్కడ చీవాట్లు పెడుతారోనని ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండిపోయారు.

### ఎందుకు వచ్చినట్లు.. ఏం చెప్పినట్లు?

రామప్పకు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వస్తున్నారని బీరాలు పలికిన కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ఊహించని షాక్ ఇచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడుతున్న క్రమంలోనే వెళ్లిపోయి హస్తం నేతలను అవాక్కయ్యేలా చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సైతం ప్రియాంక మాట్లాడుతున్న క్రమంలోనే వేదిక దిగి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో ప్రధానులుగా పనిచేసిన పలువురి పేర్లను ప్రస్తావించి తెలంగాణ నుంచి ఐదేళ్లపాటు ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహారావు పేరును ప్రస్తావించకపోవడం తెలంగాణపై ఆమెకున్న వివక్షకు అద్దం పట్టింది. 'అసలు వీళ్లు ఎందుకు వచ్చినట్లు..? ఏం చెబుతున్నట్లు?' అంటూ చాలామంది గందరగోళానికి గురయ్యారు. ట్రాన్స్‌లేషన్ బాధ్యతను ఉత్తమ్‌కుమార్ తీసుకోగా ఆయన కూడా ప్రజలను అయోమయానికి గురి చేశారు. తెలంగాణలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలను అందించినా విషయం తెలియకుండానే ప్రియాంక గాంధీ పోడు పట్టాల పంపిణీని ప్రభుత్వం వదిలివేసిందని అవగాహన లేని మాటలు మాట్లాడారు. ప్రియాంక గాంధీ రెండు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసే క్రమంలోనూ గండ్ర సత్యనారాయణరావు వేదికపైకి రాలేదు. ఒకట్రెండు సార్లు రేవంత్‌రెడ్డి పిలిచినా అందుబాటులోకి రాలేదు. దీంతో ప్రజలు గండ్ర ఎందుకు వేదికపైకి వెళ్లలేదని చర్చించుకున్నారు. ములుగు అభ్యర్థి సీతక్క రెండు, మూడు రోజుల నుంచి రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వస్తున్నారు.. వరాల జల్లులు కురిపిస్తారని చేసిన డప్పు చాటింపు ముచ్చట్లు తుస్సుమన్నాయనే చెప్పవచ్చు. ప్రజలకు ఏం కావాలి, వారి అవసరాలు ఏమిటని గుర్తెరుగని కాంగ్రెస్ నాయకులు, సభ మమ అనిపించారని వచ్చినవారు గుసగుసలాడుకుంటూ ఇంటి దారిపట్టడం కనిపించింది.



రాహుల్, ప్రియాంక మాట్లాడుతుండగా ప్రజలు వెళ్లిపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

DOCUMENT MISSING
I, R. Chandra Shekar S/o Mallaiah R/o H.No. 15-4-331, SVN Road, Warangal. My Original Registered Doc.No. 322/2011 Date 8-9-2011 is Missing While i was travelling on Bike from Vijaya Talkies to Padmakshi Temple Road. I am unable to trace. So can found it Please Call
9848073479

CHANGE OF NAME
I, MOHMAD RAMZAN, S/O. MOHMAD ANKOOS, AGE: 53 Yrs. R/o. H.No. 2-11-93, Mahatmanagar Colony, Gopalpur, Hanamkonda, Warangal Urban, T.S. I have changed my name from MOHMAD RAMZAN (Old) to MOHAMMED RAMJAN (New) as per Affidavit should be consider for all purpose & my records.
- MOHAMMED RAMJAN

కావలెను
★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

HMDA అప్రూవ్డ్ ప్లాటు
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME
★I, ABDUL WAJID PASHA, S/o. Abdul Khader, R/o. 11-23-1473, Deshaipet Road, L.B.Nagar, Warangal, TS. Changed My Name as SHAIK ABDUL WAJID S/o. Shaik Abdul Khadar.
NT-320701

★I, KHAJA SYED SAYEED, S/o. Syed Hameed, R/o. 1-9-645, Police Colony, Basith Nagar, Subedari, Hanumakonda, TS. Changed My Name as SYED KHAJA SAYEED.
NT-320701

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# గిరిజనోత్సాహం

- జయశంకర్ జిల్లాలో 7,892.91 ఎకరాలకు పోడు పట్టాలు
- 3,210 మంది రైతులకు లబ్ధి
- భూపాలపల్లి నియోజకవర్గంలో 817 మందికి 2,756 ఎకరాలు
- ఏళ్లనాటి కల సాకారం చేసిన సీఎం కేసీఆర్
- సరిహద్దు వివాదాలకు చెక్
- లబ్ధిదారులకు రైతు బంధు
- ఆనందంలో గిరిజనులు



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ) : దశాబ్ధాల నాటి కల సాకారమైన వేళ.. గిరిజనుల్లో సంతోషం వెల్లివిరుస్తున్న తరుణం.. బతుకుదెరువు కోసం ఏళ్ల నాటి నుంచి పోడు భూముల్లో సేద్యం చేసుకుంటూ జీవిస్తున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ భరోసా కల్పించారు. నేనున్నానంటూ ధీమా ఇచ్చారు. అటవీ శాఖ అధికారుల వేధింపులకు ఫుల్‌స్టాప్ పెట్టారు. పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చి బతుకుదెరువు భద్రత ఇవ్వగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3,210మంది రైతులు లబ్ధి పొందారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 817 మంది రైతులకు పట్టాలు అందాయి. జిల్లాలో మొత్తం పోడు భూముల పట్టా కోసం 70,921 ఎకరాలకు 25,394 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 3,210 మంది రైతులకు 7892.91 ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. వీరిలో 2,477 ఎకరాలకు 7,582 మంది ఎస్టీలు దరఖాస్తు చేసుకోగా, 46,444 ఎకరాలకు 17,812 మంది గిరిజనేతరులు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో అత్యధికంగా మహాముత్తారం మండలం నుంచి 3,021 మంది ఎస్టీలు పోడు పట్టాలకు దరఖాస్తు చేసుకున్నారు.

### జిల్లాలో 7892.91 ఎకరాలకు పోడు పట్టాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 7892.91 ఎకరాలకు ప్రభుత్వం పోడు పట్టాలు అందజేసింది. జిల్లాలోని భూపాలపల్లి, చిట్యాల, గణపురం, కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్, పలిమెల, రేగొండ, టేకుమట్ల మండలాల్లోని 92 గ్రామ పంచాయతీల్లో 164 హాబిటేషన్లలో 3,210 మంది రైతులకు 7892.91 ఎకరాలకు పోడు పట్టాలు అందజేశారు. భూపాలపల్లి మండలంలో 647 మంది రైతులు 1345.4 ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. అలాగే చిట్యాల మండలంలో 140 మందికి 287.76 ఎకరాలకు, గణపురం మండలంలో 13 మంది రైతులకు 26.75 ఎకరాలకు, కాటారం మండలంలో నలుగురికి 6.85 ఎకరాలకు, మహదేవపూర్ మండలంలో 290 మందికి 564.12 ఎకరాలకు, మహాముత్తారం మండలంలో 1,528 మందికి రైతులకు 4,173.39 ఎకరాలకు, మల్హర్ మండలంలో 209 మంది రైతులకు 396.41 ఎకరాలకు, పలిమెల మండలంలో 362 మంది రైతులకు 1058.31, రేగొండ మండలంలో 17 మంది రైతులకు 33.92 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చారు. పోడు పట్టాలకు ఎస్టీల నుంచి 7,582 దరఖాస్తులు రాగా గిరిజనేతరుల నుంచి 17,812 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు మోఖాపై విచారణ జరిపి పోడు పట్టాలు అందించారు.

### భూపాలపల్లి నియోజకవర్గంలో 817 మందికి..

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 33 గ్రామ పంచాయతీ పరిధిలో 51 హాబిటేషన్లలో 817 మంది రైతులకు 2,756 ఎకరాలకు పోడు పట్టా అందించారు. భూపాలపల్లి మండలంలో 647 మందికి 1345.4 ఎకరాలకు, చిట్యాల మండలంలో 140 మందికి 287.76 ఎకరాలకు, గణపురం మండలంలో 13 మందికి 26.75 ఎకరాలకు, రేగొండ మండలంలో 17 మందికి 33.92 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చారు. భూపాలపల్లి మండలంలో 1,256 మంది ఎస్టీలు, చిట్యాల మండలంలో 302 మంది, గణపురం మండలంలో 28 మంది, రేగొండ మండలంలో 172 మంది, టేకుమట్ల మండలంలో ఆరుగురు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే భూపాలపల్లి మండలంలో 3761, చిట్యాల మండలంలో 705, గణపురం మండలంలో 224, రేగొండ మండలంలో 1052, టేకుమట్ల మండలంలో 337 మంది గిరిజనేతరులు పోడు పట్టాల దరఖాస్తు చేసుకున్నారు.

### గండ్ర చొరవతో వివాదాలకు చెక్

భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చొరవతో సరిహద్దు భూ వివాదానికి తెరపడింది. కొన్నేళ్లుగా భూపాలపల్లి సరిహద్దులో రెండు జిల్లాల మధ్య పోడు చేసుకున్న గిరిజనులు, గిరిజనేతరులు సరిహద్దు సమస్యతో సతమతమయ్యారు. మంథని, భూపాలపల్లి నియోజకవర్గాల మధ్య పోడు భూములు సగానికి పైగా మంథని నియోజకవర్గంలో ఉండడంతో రెవెన్యూ పరంగా పట్టాలకు నోచుకోలేదు. ఈ విషయాన్ని పలుమార్లు ఎమ్మెల్యే గండ్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. అలాగే పోడు చేసుకుంటున్న గిరిజనేతరులు అటవీ శాఖ అధికారుల వేధింపులతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వడంతో వేధింపుల నుంచి విముక్తి పొందారు. స్వేచ్ఛగా సాగు చేసుకుంటూ రైతుబంధును సైతం తీసుకుంటున్నారు.

### ఫారెస్టోళ్ల బాధలు తప్పినయ్



కేసీఆర్ సారు మా భూములకు పట్టాలిచ్చిండు. దీంతో ఫారెస్టోళ్ల బాధలు తప్పినయ్. 20ఏండ్లుగా లెంకలగడ్డలో 2.20 ఎకరాల ఫారెస్టు భూమిలో పంటలు పండించుకుంటానం. అది తప్ప మాకు ఏ దిక్కు లేదు. నాకు ఇద్దరు బిడ్డలు, కొడుకు ఉన్నడు. ఒక బిడ్డ పెండ్లి చేసిన. పోడు భూమిలో 20ఏండ్లుగా పత్తి సాగు చేసుకుని సాదుకుంటాన. మాటిమాటికి ఫారెస్టోళ్లు వచ్చి గొడవలు చేసేటోళ్లు. ఆఫీసుకు తీసుకపోయేటోళ్లు. కేసీఆర్ సారు అచ్చినంక భూములకు పట్టాలిచ్చిండు. ఇప్పుడు రైతు బంధు పైసలు కూడా పడతానయ్. కేసీఆర్ సారు మేలు మరిచిపోం.

*– లింగి చిలుకక్క, లెంకలగడ్డ, భూపాలపల్లి జిల్లా*